# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం...

**వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి...**
**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి**



కోరుట్ల ఏప్రిల్ 16 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం చింతకుంట భూషణ్ రావు పేట పెగ్గర్ల దూలూర్ సిరికొండ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ప్రారంభించిన కథలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు కష్టపడి చెమటోడ్చి పండించిన పంటను గిట్టుబాటు ధరకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మాత్రమే విక్రయించాలని సూచించారు గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను పూర్తిగా ఎత్తివేస్తామని చెప్పిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు ధాన్యం తూకం వేసిన తర్వాత సరైన లారీ సౌకర్యం లేక మిల్లుకు తరలించిన ధాన్యాన్ని దింపకుండా రోజులు గడిచేవని అలా రోజులు గడిచిన తర్వాత తప్ప తాలు వెయిట్ లాస్ అని రకరకాల కారణాలు చెబుతూ మిల్లర్లు క్వింటాలకు 5 నుంచి 6 కిలోల దోపిడీ చేశారని ఇట్టి విషయాన్ని మండల స్థాయి జిల్లా స్థాయి అధికారుల వరకు తీసుకెళ్లినా కానీ ఫలితం ఉండేది కాదని మిల్లర్లు ప్రభుత్వ నిండా ముంచాయి కానీ ప్రస్తుతం ఉన్న ఈ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ రైతులకు పెద్దపీట వేస్తూ సన్న వడ్లు పండించిన రైతులకు క్వింటాల్ కి 500 రూపాయల బోనస్ ను ఇస్తూ అలాగే ధాన్యం కొనుగోలు చేసిన రెండు రోజుల్లో వచ్చిన మొత్తాన్ని రైతు ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి తో పాటు కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజీమ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పులి శిరీష హరిప్రసాద్ ఏపీఎం నరహరి మండల కాంగ్రెస్ పార్టీ జవాజి రవి సోషల్ మీడియా కన్వీనర్ కూన అశోక్ డైరెక్టర్లు వాకిటి రాజారెడ్డి కారపు గంగాధర్ రమేష్ నాయక్ జవాజి చౌదరి యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కాశవత్రి అనిల్ గడ్డం స్వామి రెడ్డి తలారి మోహన్ వర్ధినేని లింగారావు అంగ మహేష్ గడ్డం చిన్నారెడ్డి గాజ ప్రభాకర్ లోక నరసారెడ్డి గోపిడి ధనుంజయ రెడ్డి కుంట రెడ్డి రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ఉచిత గాలి కుంట వ్యాధి నివారణ టీకాలు...

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్



మేట్ పల్లి ఏప్రిల్ 16 (వుదయం విలేఖరి) మెట్పల్లి మండలం వెల్లుల్ల గ్రామంలో పశువైద్య అండ్ పశుసంవర్ధక శాఖ అధ్వర్యంలో ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని మెట్పల్లి పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ కూన గోవర్ధన్ ప్రారంభించారు ఈసందర్భంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్ ఆత్మకూర్ పశువైద్యాధికారి డాక్టర్ అశోక్ లు మాట్లాడుతూ ఆవులు గేదెలు 3 నెలల పైబడిన దూడలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందని తెలిపారు ఈ వ్యాధి వైరస్ వల్ల వచ్చే అంటువ్యాధి ఈ వ్యాధి సోకిన పశువులకు గాలి ద్వారా వ్యాప్తి చెందుతుందని ఈ టీకా వేయించడం వల్ల పాల ఉత్పత్తి తగ్గడం గర్భ స్రావం వంటివి జరగవని ఇట్లాంటి అపోహలు మాని కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో నిర్వహిస్తున్న ఈ ఉచిత గాలి కుంటు నివారణ కార్యక్రమాన్ని వినియోగించుకొని వ్యాధి నిర్మూలనకు తోడ్పాడాలని మనీషా పటేల్ కోరారు కావున మూడు నెలల వయస్సు దాటిన దూడలకు ఆవులు గేదెలకు టీకాలు వేయించాలని సూచించారు ఈకార్యక్రమంలో పశువైద్య సహాయక సిబ్బంది రమణయ్య రమాదేవి చిరంజన్ మోహన్ పాడి రైతులు దూలూరు రాజారెడ్డి గోపి గౌడ్ మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మారుతీ తదితరులు పాల్గొన్నారు

# యుద్ధ ప్రాతిపదికన మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం...

## మార్కెట్ కమిటీ చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి



కోరుట్ల ఏప్రిల్ 15 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలంలోని బొమ్మెన గంభీర్పూర్ తాండ్రియాల్ తొర్తి గ్రామాలలో మంగళవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన కథలాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉంద్రా నారాయణరెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పండించిన పంటలను దళారులకు అమ్ముకోవద్దని దళారులకు అమ్ముకొని మోసపోవద్దని ప్రభుత్వ ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్మకాలు జరుపుకొని రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి తో పాటు కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పులి శిరీష హరిప్రసాద్ గంభీర్పూర్ పేస్ట్ చైర్మన్ దాసరి గంగాధర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వాకిటి రాజారెడ్డి కారపు గంగారెడ్డి నల్లగొండ విజయ్ జవ్వాది చౌదరి భూమయ్య జాప మధు రాజేందర్ నరేష్ దేవదాసు రైతులు తదితరులు పాల్గొన్నారు

# అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గురుకుల విద్యార్థులు...

## గురుకుల విద్యార్థులను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న కూన గోవర్ధన్



కోరుట్ల ఏప్రిల్ 16 (వుదయం ప్రతినిధి) మంగళవారం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు జ్వరంతో బాధపడుతూ కోరుట్ల ప్రభుత్వ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ బుధవారం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు ఈ సందర్భంగా అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించి వేసవిలో వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు వీలైనంత ఎక్కువగా మంచి నీటిని తాగాలని సూచించారు అనంతరం ఆసుపత్రిని సందర్శించి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ తో పాటు మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి కోరుట్ల పట్టణ ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు షేక్ అమీర్ కోరుట్ల పట్టణ మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఎండి ఫైసల్ తదితరులు పాల్గొన్నారు

# ఒలంపియాడ్ పరీక్షలలో లిటిల్ జీనియస్ విద్యార్థుల ప్రతిభ...



కోరుట్ల ఏప్రిల్ 16 (వుదయం ప్రతినిధి) ఈ-అభ్యాస్ అకాడమీ వారు దేశ వ్యాప్తంగా నిర్వహించిన ఆర్ఎమ్ఎమ్ (రామానుజన్ మ్యాథ్స్ మహోత్సవ్ ఆర్ఎస్ఎమ్ (రామానుజన్ సైన్స్ మహోత్సవ్) బిమ్యాట్ (బోస్ మెడికల్ అప్టిట్యూడ్) కేసిసిఎమ్ (కల్పనా చావ్లా క్రియేటివ్ మైండ్స్) ఒలంపియాడ్ పరీక్షలలో లిటిల్ జీనియస్ హైస్కూల్ కు చెందిన 8 మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులు అందుకున్నారు ఆర్ఎమ్ఎమ్ లో 6వ తరగతి కి చెందిన మహవీన్ జాహన్ మొదటి ర్యాంక్ 9వ తరగతి కి చెందిన జి శరవణ్ రెండో ర్యాంక్ సాధించారు ఆర్ఎస్ఎమ్ లో 7వ తరగతి కి చెందిన అబ్దుల్లా తాహ మొదటి ర్యాంకు 9వ తరగతికి చెందిన జే సాయిహర్ష రెండో ర్యాంక్ సాధించారు బిమ్యాట్ లో 8వ తరగతికి చెందిన సిహెచ్ దాక్షర మొదటి ర్యాంక్ సాధించారు కేసిసిఎమ్ ప్రాజెక్ట్ లో 6వ తరగతికి చెందిన ఎస్ సిరిచందన మొదటి ర్యాంక్ 9వ తరగతికి చెందిన ఎమ్ ప్రణవి మూడవ ర్యాంక్ సాధించారు ఉత్తమ స్థాయిలో ప్రతిభ కనబరిచి మొదటి మూడు ర్యాంకులలోపు స్థానం పొందిన ఈ విద్యార్థులకు బహుమతులను ఏప్రిల్ 14 వ తేదీ సోమవారం రోజున హైదరాబాద్ లోని భారతీయ విద్యా భవన్ ఆడిటోరియంలో నిర్వహించిన సత్కార కార్యక్రమంలో డిఆర్డివో మాజీ సైంటిస్ట్ సతీష్ రెడ్డి రాష్ట్ర మాజీ విద్యాశాఖ కార్యదర్శి జనార్దన రెడ్డి బహుమతులు అందజేశారు అలాగే రాష్ట్రంలోనే బెస్ట్ ఒలంపియాడ్ స్కూల్ గా ఎంపికైన లిటిల్ జీనియస్ హైస్కూల్ డైరెక్టర్ కొత్త రాజును కూడా సన్మానించారు పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో ఆ విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ బండి మహదేవ్ ను సత్కరించారు ఈ సందర్భంగా బండి మహదేవ్ మాట్లాడుతూ ఇలాంటి ఒలంపియాడ్ లాంటి పోటీ పరీక్షల్లో పాల్గొంటేనే ఉత్తమ విద్యార్థుల ట్యాలెంట్ బయటపడుతుందని అలాంటి సందర్భాల్లోనే మేధావులు గొప్ప సైంటిస్టులు అయ్యే అవకాశం వుంటుందని మీరూ భవిష్యత్తు లో గొప్ప మేధావులు సైంటిస్టులు కావాలని వారిని కొనియాడారు ఈకార్యక్రమంలో హైస్కూల్ ప్రిన్సిపాల్ కలకుంట్ల రాధాకృష్ణ ప్రైమరీ ప్రిన్సిపాల్ వినోద ప్రీ ప్రైమరీ ప్రిన్సిపాల్ సంధ్యారాణి పాఠశాల అడ్వైజర్ కటుకం శంకర్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# రజతోత్సవ సభకు బీడీ కార్మికులకు ఆహ్వాన పత్రిక అందజేత..

## ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



కోరుట్ల ఏప్రిల్ 15 (వుదయం ప్రతినిధి) ఈ నెల 27వ తేదీన జరగబోయే రజతోత్సవ సభకు రావాల్సిందిగా కోరుట్ల బీడీ కార్మికులను ఆహ్వానించిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ సందర్భంగా కేసీఆర్ బీడీ కార్మికుల కష్టాన్ని గుర్తించి దేశంలోనే బీడీ కార్మికులకు జీవన భృతి ఇచ్చిన ఏకైక రాష్ట్రం మన తెలంగాణ అని వారికి గుర్తు చేశారు మొదట బీడీ మహిళలకు 1000 పెన్షన్ ఇచ్చుకున్నాం తరువాత 2000 చేసుకున్నాం మల్ల కేసీఆర్ ప్రభుత్వం వస్తే 4000 ఐతుండే కానీ దురదృష్టవశాత్తు కొందరి తప్పుడు ప్రచారాలతో కేసీఆర్ ప్రభుత్వం పోయిందని మిగిలిన బీడీ కార్మికులకు కూడా పెన్షన్ అందించాలని మొన్ననే అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరానని మహిళలకు వివరించారు ఒకవేల వారు ఇవ్వనున్న మల్ల వచ్చేది మనమే మల్లి అందరిని ఆదుకునేది కేసీఆర్ గారే అని మహిళకు తెలిపారు అలాగే కోరుట్ల పట్టణంలో పలు కుల సంఘ సభ్యులను కలిసి కేసిఆర్ రజతోత్సవ సభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు మహిళలందరూ కేసీఆర్ ని ఆశీర్వదించడానికి ప్రతి ఒక్కరు ఈ నెల 27వ తేదీన జరగబోయే వరంగల్ సభకు రావాల్సిందిగా విన్నవించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు చీటీ వెంకట్రావు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కౌన్సిలర్లు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# తేజ హోమియో హాస్పిటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



జగిత్యాల ఏప్రిల్ 16 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కేంద్రాల్లో బుధవారం తేజ హోమియో హాస్పిటల్ ను ప్రారంభించిన జగిత్యాల నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ స్థానిక బైపాస్ రోడ్ లో తేజ హోమియో హాస్పిటల్ డాక్టర్ కృష్ణ తేజ నూతనంగా ఏర్పాటు చేసిన హాస్పిటల్ ను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తో పాటు రోటరీ క్లబ్ సభ్యులు మంచాల కృష్ణ సిరిసిల్ల శ్రీనివాస్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ క్యాదసు నవీన్ శ్రీనివాస్ రావు హోమియోపతి డాక్టర్ తేజ శ్రీనివాస్ హరిచరణ్ రావు తదితరులు పాల్గొన్నారు

# వికాస్ రావుకు గజమాలతో స్వాగతం...

మేట్ పల్లి ఏప్రిల్ 16 (వుదయం ప్రతినిధి) మెట్పల్లి మండలం రామలచ్చకపేటలో జరిగిన వివాహ వేడుకలకు హాజరైన వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి బిజెపి నాయకులు డాక్టర్ చెన్నమనేని వికాస్ రావుకు మెట్పల్లి మండల బిజెపి సీనియర్ నాయకులు ఇల్లెందుల శ్రీనివాస్ గజామాలతో స్వాగతం పలికారు ఈసందర్భంగా శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో చిన్నమనేని వికాస్ రావుతో పాటు మాజీ ఎంపీటీసీ రాజ్పాల్ తదితరులు బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

### వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన చిన్నమనేని వికాస్ రావు

కోరుట్ల ఏప్రిల్ 16 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండల్ పెగ్ లా బూత్ స్థాయి కమిటీ అధ్యక్షులు అనుదీప్ లావణ్య వివాహం రామలచ్చక పేటలో జరగగా వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు ఈ కార్యక్రమంలో చెన్నమనేని వికాస్ రావుతో పాటు భారతీయ జనతా పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అస్వస్థతకు గురైన గురుకుల విద్యార్థులను పరామర్శించిన బిజెపి నేతలు...



కోరుట్ల ఏప్రిల్ 16 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ కల్లూరు రోడ్డులో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మంగళవారం పలువురు విద్యార్థులు అస్వస్థకు గురై ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా బుధవారం కోరుట్ల పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బింగి వెంకటేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి విద్యార్థులను కలుసుకొని వారు ఆరోగ్య పరిస్థితిని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకొని విద్యార్థులకు పాలు పండ్లు పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రెండు కూడా కోరుట్ల పరిసరాల్లో ఉన్న గురుకులాలను అందులో ఉండే విద్యార్థుల యోగక్షేమాలను పట్టించుకోవడంలేదని గత సంవత్సర పెద్దాపూర్ గురుకులంలో పాముకాటు ఘటనలు ఇంకా చెదిరిపోక ముందే మళ్లీ మంగళవారం కళ్ళు రోడ్లో గల గురుకులంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయం విద్యార్థుల తల్లిదండ్రుల మనోభావాలను దెబ్బతీస్తుంది అన్నారు ప్రతి పేద విద్యార్థి తల్లిదండ్రులు గురుకులాల్లో చదివిస్తే మంచి పౌష్టికాహారం నాణ్యమైన విద్య నాణ్యమైన వసతి ఉంటుందని ఇలాంటి గురుకులాల్లో చదివిస్తుంటే వారి నమ్మకాలను కూడా వమ్ము చేస్తూ గురుకులాలంటేనే భయపడే విధంగా ఈ ప్రభుత్వం తయారయ్యాలా చేస్తుందన్నారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం భవిష్యత్తుల వారి ఆరోగ్యంతో ఆడుకోవద్దని పార్టీలను పక్కనపెట్టి విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని స్థానిక భారత రాష్ట్ర సమితి పార్టీ ఎమ్మెల్యే స్థానిక అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల%అబ% కోరుతున్నామన్నారు ఎండ తీవ్రమైన దృష్ట్యా ఇప్పటికైనా చర్యలు తీసుకొని విద్యార్థులకు కూలర్లు చల్లని నీరు పౌష్టికాహారం అందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుదవేని మహేష్ కస్తూరి లక్ష్మీనారాయణ పట్టణ మాజీ కౌన్సిలర్లు పెండం గణేష్ మాడవేణి నరేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి చెట్లపల్లి సాగర్ పట్టణ ఉపాధ్యక్షులు ఎర్ర రాజేందర్ ముల్క ఆంజనేయులు ఓల్లోజీ నగేష్ మాజీ పట్టణ అధ్యక్షులు చిరుమళ్ళ ధనుంజయ్ పోతుగంటి శ్రీనివాస్ గుద్దేటి రాజేందర్ మేకల గణేష్ దమ్మ సంతోష్ పట్టణ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ నిబంధనలు పాటించాలి ప్రైవేటు పాఠశాలాల యాజమాన్యం

## మండల విద్యాశాఖ అధికారి కి వినతిపత్రం



గద్వాల ఏప్రిల్ 16 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో గద్వాల మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్ కి యు పి ఎసా ఐ. రాష్ట్ర సహాయ కార్యదర్శి వామన్ పల్లి రంగస్వామి, పిడి ఎస్ యు జిల్లా అధ్యక్షులు హలీం పాషా లు బుదవారం గద్వాల మండల పరిదిలోని ప్రైవేటు పాఠశాలాల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ నిబంధనాల ప్రకారం ప్రైవేటు పాఠశాలలో ఒంటి పూట బడులు మధ్యాహ్నం వరకే నిర్వహించాలని నిబంధనలో ఉన్న ప్రైవేటు పాఠశాల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ ఉదయం నుంచి సాయంత్రం వరకు పాఠశాలలు నడుపుతున్నారని అన్నారు. ప్రైవేటు స్కూల్ యాజమాన్యల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది, ఫీజుల విషయంలో తల్లిదండ్రులను అడగకుండా క్లాస్ రూమ్ లో విద్యార్థులను నిలబెట్టి తోటి విద్యార్థుల ముందు విద్యార్థిలను అవమానించి మానసిక ఇబ్బందికి గురి చేస్తున్నారని తెలిపారు. ఫీజులు కట్టని తల్లిదండ్రుల పిల్లలకు లెటర్లు రాసి ఇంటి దగ్గర మీ తల్లిదండ్రులకు చూపెట్టండి అనీ నోటీసులు జారీ చేస్తున్నారని విమర్శించారు. రోజు రోజుకు ప్రైవేటు స్కూల్ యాజమాన్యం దోపిడీ మితిమీరి పోతుందని అన్నారు. ఏ అధికారి మాకు ఎదురు రాలేదని అహంకారంతో రెచ్చిపోతున్న ప్రైవేటు స్కూల్ యాజమాన్యల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఉన్న ప్రైవేటు స్కూల్లో దోపిడిని చూసి చూడనట్టుగా వివరిస్తున్నారు అని అన్నాను. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో నూతన విద్యా సంవత్సరం 2025-2026 ముందస్తు అడ్మిషన్లు తీసుకుంటున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే గద్వాల పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాలలు మౌలిక వసతులు లేనటువంటి పాఠశాలలపై ఆట స్థలాలు ఫైర్ సేఫ్టీ లేని పాఠశాలను 2026 విద్యా సంవత్సరానికి అనుమతులు ఇవ్వకుండా రద్దు చేయాలని అన్నారు. గద్వాల పట్టణ కేంద్రంలో ఫ్లెక్సీలతో హోల్డింగ్లతో ప్రైవేట్ పాఠశాలలు ప్రచారాలను అడ్డుకోవాలని విద్యార్థి సంఘం నాయకులు ఎంఈఓ కి వినతి పత్రం అందజేశారు.

# ముఖ్యమంత్రి సహా నిధి చెక్కుల పంపిణీ...

**టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు**



మెట్ పల్లి ఏప్రిల్ 16 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణ టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు నివాసంలో 5 లక్షల 60 వేల రూపాయల విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు తో పాటు మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్ కర్లేడ గంగాధర్ మొగిలి రాజేందర్ బైండ్ల శ్రీకాంత్ కోరే రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ జోగులాంబ,బాల బ్రహ్మేశ్వర స్వామి వార్లను దర్శించుకున్న

విజయవాడ పీఠం అష్టాక్షరి సంపత్ కుమార్ రామానుజన్ జీయర్ స్వామి



అలంపూర్ ఏప్రిల్ 16 (వుదయం ప్రతినిధి)శ్రీ జోగులాంబ,బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను విజయవాడ పీఠం అష్టాక్షరి సంపత్ కుమార్ రామానుజన్ జీయర్ స్వామి దర్శించుకున్నారు.ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభం తో స్వాగతం పలికి అమ్మ వారిని స్వామి వారి దర్శనం చేయించి తీర్థ ప్రాసదాలు అందజేశారు.అనంతరం అలయ కార్యనిర్వహణ అధికారి అర్.పురందర్ కుమార్ వారికి అమ్మ వారి స్వామి వారి చిత్ర పఠమును అందజేశారు.

# వడ్లు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన:ఎమ్మెల్యే విజయుడు



అలంపూర్ ఏప్రిల్ 16 (వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజక వర్గంలోని ఎర్రవల్లి మండలం కొండేరు స్టేజి దగ్గర వడ్లు కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే విజయుడు ప్రారంభించారు. రైతులు పండించే వడ్లు మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లపై ఎమ్మెల్యే ఆరా తీశారు. రైతులకు కొనుగోలు కేంద్రం ఉపయోగపడాలని కొనుగోలు కేంద్రం అధికారులను ఆదేశించారు.రైతులకు నష్టం వచ్చేలా కాకుండా,లాభాలు వచ్చేలా దానికి అనుగుణంగా అధికారులు రైతులను సమన్వయం చేసుకోవాలని రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన కాంగ్రెస్ నాయకులు

-కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి-



రామకృష్ణాపూర్ /ఏప్రిల్ 16నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీనీ ఏ 1గా,రాహుల్ గాంధీని ఏ 2గా నమోదు చేయడం పూర్తిగా రాజకీయ కక్ష సాధింపుతో కూడిన పిరికిపంద చర్యగా భావిస్తూ, ఖండిస్తున్నామని, టిపిసిసి ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథ్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి వోడ్నాల శ్రీనివాస్ అన్నారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ ఏఐసీసీ ఆదేశానుసారం, టీపీసీసీ పిలుపు మేరకు క్యాతనపల్లి మునిసిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ గాంధీ కుటుంబం చరిష్మా ను కోల్పోయే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, మాజీ ఎంపీటీసీ పుల్లూరి కళ్యాణ్, మాజీ వార్డు సభ్యులు ఉప్పులపు సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నీలం శ్రీనివాస్ గౌడ్ , గాండ్ల సమ్మయ్య, బుడిగె శ్రీనివాస్, పలిగిరి కనకరాజు, బంగారు ప్రసాద్, బింగి శివకిరణ్, రాజేశం, గండి కుమార్,మహిళా నాయకురాలు రాజేశ్వరి, దేవి తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ కూలీలు పనులను పరిశీలించి పలు సూచనలు ఇవ్వడం జరిగింది ఎంపీడీఓ



ఊర్కొండ ఏప్రిల్16(వుదయం ప్రతినిధి): ఈరోజు రాచాలపల్లి గ్రామ పరిధిలో జరుగుచున్న ఫీడర్ ఛానల్ పనులను పరిశీలించడం, కూలీలతో మాట్లాడి కొలతల ప్రకారం పనిచేయడం వల్ల రోజుకూలీ రూ. 307/- వస్తుందని, ఎండాకాలం కావడం వల్ల వడదెబ్బ తగిలే ప్రమాదం ఉంటుందని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని, త్రాగునీరు, షేడ్ నెట్, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచాలని పంచాయతీ కార్యదర్శికి సూచించడం జరిగింది. ఈ సందర్శనలో శ్రీ లక్ష్మణ్, ఎంపీఓ, శ్రీ నర్సింహా, ఏ పి ఓ, శ్రీమతి ఇందిర, పంచాయతీ కార్యదర్శి, శ్రీ బాలరాజ్, ఎఫ్. ఏ. పాల్గొన్నారు.

# జనరల్ సెక్రెటరీ బి దానయ్యకే మా మద్దతు.!

- టిజిఎన్పిడిసిఎల్ అధ్యక్ష, కార్యదర్శులు, ప్రతినిధులు
- సి ఈ సి మీటింగ్ నిర్ణయమే ఫైనల్ నిర్ణయం
- మాతంగి శ్రీనివాస్ ఏకపక్ష నిర్ణయాలు చెల్లవు
- ప్రశ్నించే ప్రతినిధులపై చర్యలు చెల్లవు





హనుమకొండ, ఏప్రిల్ 14(వుదయం జిల్లా ప్రతినిధి) : టిజిఎన్పిడిసిఎల్ పరిధిలోని వివిధ జిల్లాల అధ్యక్షా కార్యదర్శులము, ప్రతినిధులము తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ%ఎ%ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ రి.నం. 202/2010 అసోసియేషన్ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ మాతంగి శ్రీనివాస్ ఫోర్ మెన్ గ్రేడ్-2ఆర్ ఎస్ టి బి స్టేషన్ రామగుండం ఫుల్ టైం పర్మిషన్ పేరుమీద హైదరాబాదులో ఉంటూ గత రెండు సంవత్సరాల నుండి అసోసియేషన్ కు ఏ విధమైన సేవలందించకుండ అసోసియేషన్ కు సంబంధించి ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించడం లేదని ఇటీవల ఫిబ్రవరి 22 తేదీ రోజున హైదరాబాద్ లో జరిగిన స్టేట్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ లో వారిని నిక్కచ్చిగా ప్రశ్నించినందుకు ఎన్పిడీసీఎల్ కంపెనీ జనరల్ సెక్రెటరీ బి.దానయ్య ఏడిఈ పై కక్ష పెంచుకొని వారిపట్ల విచక్షణ రహితంగా ప్రవర్తిస్తూ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటూ అసోసియేషన్ బైలాస్ కి విరుద్ధంగా అధికారులకు లేఖలు ఇస్తూ నియంతల ప్రవర్తిస్తు అసోసియేషన్ గౌరవ ప్రతిష్టలు మంటగలిపే విధంగా మాతంగి శ్రీనివాస్ ప్రవర్తిస్తున్నాడు. ప్రతినిధులను, సభ్యులను, కించపరుస్తూ మానసిక వేధింపులకు గురిచేస్తూ సంఘము యొక్క స్థాయిని దిగజార్చే విధంగా వాట్సాప్ గ్రూపులలో పోస్టు పెడుతూ వాటిని అధికారులకు పత్రికా ప్రకటనలకు ఇస్తున్నాడు. అంతేకాకుండా అతి త్వరలో ఎన్నికలు జరుపుకొనుటకు సిద్ధంగా ఉన్నందున అ ఎలక్షన్ లో తనకు మద్దతు లభించక ఓడిపోతానన్న భయంతో అభద్రతా భావానికి లోనై అనాలోచిత నిర్ణయాలు తీసుకొని ఏకపక్షంగా నియంతల ప్రవర్తిస్తున్నాడు. తదుపరి ఎన్నికలు జరిగి నూతన కమిటీలను ఎన్నుకునే వరకు ఎన్పిడీసీఎల్ కంపెనీ ప్రధాన కార్యదర్శిగా బి.దానయ్య నాయకత్వానికి మా సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాము. మాతంగి శ్రీనివాస్ సెక్రటరీ జనరల్ యజమాన్యానికి ఇచ్చే లేఖలు గాని పత్రిక ప్రకటనలు గాని చెల్ల నేరవని తెలియజేస్తున్నాము. సంఘంలో ఎవరైనా వ్యతిరేక కార్యకలాపాలు చేస్తున్నట్లు కనిపిస్తే సి ఇ సి మీటింగ్ పెట్టి చర్చించి సంబంధిత వ్యక్తికి నోటీసులు ఇచ్చి 15 రోజుల, 30 రోజులు సమయం ఇచ్చి వారి నుండి వచ్చిన జవాబు పై సి ఇ సి నిర్ణయము తొలగించాలా లేదా అని ఉంటుంది. సంఘం అంటే ఏ ఒక్కరి ఇష్టం ప్రకారం నడిచేదికాదు కమిటి నిర్ణయానికి కట్టుబడి ఉండాలని తీర్మానిస్తున్నాము.

# ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలి

## - హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ, ఏప్రిల్ 16(వుదయం జిల్లా ప్రతినిధి) : మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి లో పలువురు లబ్ధిదారులకు చెందిన నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు.



ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టిన లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడారు. ఇండ్ల నిర్మాణం చేపట్టి ఎన్ని రోజులు అవుతుందని, నిర్మాణానికి మెటీరియల్ ఎక్కడినుండి తెచ్చుకుంటున్నారని, ఇప్పటివరకు ఎంత ఖర్చయిందని, ఎంత విస్తీర్ణంలో ఇంటి నిర్మాణం చేపట్టారని గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులను కలెక్టర్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసుకునే విధంగా చూడాలన్నారు. బేస్మెంట్ పూర్తయిన ఇండ్లకు రెండు రోజుల్లో లక్ష రూపాయల చొప్పున లబ్ధిదారుల ఖాతాల్లో జమా చేయనున్నట్లు తెలిపారు. ఈ గ్రామానికి ఎన్ని ఇండ్లు మంజూరయ్యాయని, ఇప్పటివరకు ఎన్ని ప్రారంభమయ్యాయి అని ఎంపీడీవో వీరేశంను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. బేస్మెంట్ పూర్తి చేసుకున్న లబ్ధి దారుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. అదేవిధంగా ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించి ఎంపీడీవో%ఎ%ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, ఆర్డీవో రాథోడ్ రమేష్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు

# ములకలపల్లి మండలంలో ఎమ్మెల్యే జారె పర్యటన ప్రభుత్వ వారిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం





ఏప్రిల్ 16 ములకలపల్లి,(వుదయం ప్రతినిధి):ములకలపల్లి మండలం చాపరాలపల్లి గ్రామంలో ప్రభుత్వం ద్వారా ప్రాథమిక వ్యవసాయ సహకార పరిమిత సంఘం ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సన్నరకం వరి ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందించటం కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని రైతు కష్టానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే గౌరవమని తెలిపారు ఈ సందర్భంగా తాను ఒక రైతు కుటుంబం నుంచి వచ్చిన వాడినేనని గుర్తు చేశారు.రైతే మన దేశానికి వెన్నుముక అని రైతు ఆరుగాలం కష్టపడితేనే మనమంతా తినగలుగుతున్నామని అలాంటి రైతుకు మద్దతుగా నిలవాలని తెలంగాణ ప్రభుత్వం రెండులక్షలరుణమాఫీ 24 గంటల ఉచిత విద్యుత్ రైతు భరోసా పామాయిల్ పంటకు మద్దతు ధర వరిధాన్యానికి బోనస్ లాంటి పథకాలతో పాటు మరికొన్ని సంక్షేమ పథకాలు అందిస్తుందని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వం నేరుగా ధాన్యం సేకరించడం వలన మధ్యవర్తుల దోపిడీకి అవకాశం లేకుండా ఉంటుందన్నారురామచంద్రాపురం గ్రామంలో బాల్ద అరుణమ్మ పూరిల్లు ఇటీవల అగ్ని ప్రమాదంలో కాలిపోగా ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం ప్రభుత్వం తరపున అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

చాపరాలపల్లి ఎస్సీ కాలనీలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కాకాటి రాఘవులు కుటుంబాన్ని పరామర్శించి ధైర్యంగా ఉండాలని సూచించారు ఏ అవసరం ఉన్నా తనను సంప్రదించాలన్నారు

ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో గుడ్ల పుల్లారావు , ఎంపీడీవో గద్దె రేవతి , పిఎసిఎస్ చైర్మన్ సునంద , అగ్రికల్చర్ ఏవో అరుణ్ కుమార్ ,మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ మాజీ జెడ్పిటిసి బత్తుల అంజి, మాజీ సర్పంచ్లు కారం సుధీర్ , సున్నం సుధాకర్ ,మండల కిసాన్ సెల్ అధ్యక్షులు అచ్చన వెంకటేశ్వరరావు , అమర్నాద్, నల్లమోతు జగదీష్ ,నన్నా జగదీష్ ,మునీశ్వరావు ,కొప్పుల రాంబాబు , సురభి రాజేష్ , జుబ్బురు అక్కులు , జుబ్బురు గోపాల్ గ, కాపా సీతారాములు , చనుబోయిన రాజు , అచ్చన రాంబాబు ,బాల్ద వశాంత్ ,బాలాజీ , రాజేష్ , యూత్ ఉపాధ్యక్షులు పాలకుర్తి సుమిత్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# పేట రైతు బజార్ లో దళారీల రాజ్యం వత్తాసు పలుకుతున్న మునిసిపల్ సిబ్బంది

నారాయణపేట టౌన్ ఏప్రిల్ 16(వుదయం ప్రతినిధి)నారాయణపేట రైతు బజార్ లో దళారీల రాజ్యం రోజురోజుకు పెరుగుతుందని వారిని పట్టించుకోకుండా మునిసిపల్ అధికారులు దళారీలకు వత్తాసు పలుకుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.పేరుకు మాత్రమే రైతు బజారుగా నిర్మించి దళారీల వ్యాపారం కొనసాగిస్తున్నారని కొందరు ఆరోపిస్తున్నారు. వివిధ గ్రామాల నుండి రైతులు తెచ్చిన కూరగాయలను వారు విక్రయించకుండా దళారీల దౌర్జన్యంతో రైతులు తక్కువ ధరకు దళారీలకే అప్పజెప్పి వెళ్ళిపోతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. రైతు బజార్లో దళారీల



దౌర్జన్యం అరికట్టేందుకు స్థానిక మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. కనీసం అంగడి రోజు వారానికి సరిపడా కూరగాయలు కొందాం అని రైతు బజార్ కు వెళ్తే ఉదయం 7గంటల లోపు వెళ్లి చూస్తే అక్కడ రైతులు కనపడరు.దళారీల్లా దోచుకునే వాళ్ళు తప్ప రైతు కనపడడు.రైతులను అక్కడనుండి దౌర్జన్యంగా లేపి పంపించి ధరలు పెంచి కూరగాయలు అమ్మడం ఇక్కడ నడుస్తున్న వ్యవస్థ. రైతు బజారు లో రైతులు అమ్మే రేటు ఉండాలి కదా అని ప్రశ్నిస్తే మీరెవరు అడగడానికి అని సామాన్యుల పై దళారులు విరుచుకు పడుతున్నారు.

# ఆదాయ పన్ను ఆప్షన్ ఎంపిక కోసం దరఖాస్తులు

బెల్లంపల్లి, ఎప్రిల్16 (వుదయం ప్రతినిధి)

సింగరేణి ఉద్యోగులు 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఆదాయపు పన్ను లెక్కించేందుకు ఆప్షన్ లను ఎంపిక చేసుకొని దరఖాస్తులను సంబంధిత గనులు, డిపార్ట్మెంట్ల వద్ద అందజేయలని ఏరియా అధికార ప్రతినిధి రెడ్డిమల్ల తిరుపతి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదాయపు పన్ను లెక్కించడానికి రెండు ఆప్షన్ లు ఉన్నాయని అన్నారు. మొదటిది ఆప్షన్ 1 ( పాత పన్ను పద్దతి) అన్ని మినహాయింపులతో కలిపి పన్ను రెట్ల ప్రకారం రెండవది ఆప్షన్ 2( కొత్త పన్ను విధానం) కొన్ని మినహాయింపులు లేకుండా కొత్త పన్ను రేట్ల ప్రకారం. కాగా ఆప్షన్ ఎంపిక చేసుకొని ఉద్యోగులందరికీ ఆటోమేటిక్ గా ఆప్షన్ 2 ( కొత్త పన్ను విధానం ప్రకారం ఆదాయపు పన్ను మినహాయించడం జరుగుతుందన్నారు. ఎవరైనా ఉద్యోగులు ఆప్షన్ 1 ఎంపిక చేసుకోవడం ప్రయోజనం అనుకుంటే దరఖాస్తును సంబంధిత గనులు, డిపార్ట్మెంట్ల అధికారులకు అందజేయాలని ఆయన కోరారు.

# నేడు భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమం

లక్షెట్టిపేట, ఏప్రిల్ 16 (వుదయం ప్రతినిధి): పట్టణంలోని స్థానిక రైతు వేదికలో భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు బుధవారం తహసిల్దార్ దిలీప్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్టు తహసిల్దార్ తెలిపారు. కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, రైతు సంఘం నాయకులు హాజరుకావాలని కోరారు.

# జెన్పాక్ట్ నియామకాలలో సత్తాచాటిన విద్యార్థులు



హనుమకొండ, ఏప్రిల్ 16(వుదయం జిల్లా ప్రతినిధి) : పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి) హనుమకొండలో కామర్స్ అండ్ వ్యాపార నిర్వహణ శాస్త్ర విభాగం మరియు తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో 16 -04-2025 న ప్రముఖ కార్పోరేట్ సంస్థ జెన్ ప్యాక్ సంస్థలో నియామక పత్ర ప్రధాన కార్యక్రమంలోప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి చంద్రమౌళి అధ్యక్షత వహించి మట్లాడుతూ ప్రముఖ బహుళ జాతి సంస్థల్లో ఒకటైన జెన్ ప్యాక్ట్ ద్వారా 56 మంది బీకాం మరియు బి బి ఏ విద్యార్థినిలు 60 గంటల శిక్షణా కార్యక్రమాన్ని పొంది అందులో 17 మంది విద్యార్థినులు నియమితులు కావటం కళాశాలకు గర్వకారణమని తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జెన్పాక్ట్ నియామకాలలో సత్తాచాటిన పింగిళి కళాశాల విద్యార్థులు అనీ తెల్పినారు.

జెన్ ప్యాక్ట్ కార్యక్రమ ముఖ్యఅతిథి జెన్ ఫ్యాక్ట్ సంస్థ శిక్షణాధికారిణి మంజుల షిండే మాట్లాడుతూ పింగిళి కళాశాల విద్యార్థినిలు మరే ఇతర కార్పొరేట్ సంస్థలకు తీసిపోని విధంగా అత్యున్నత స్థాయిలో తమ యొక్క ప్రతిభను కనబరిచి నియమితులు కావడం ప్రభుత్వ కళాశాలలో మొట్టమొదటిసారి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి డా. ఏ .సారంగపాణి మాట్లాడుతూ జన్పాక్ సంస్థతో కుదుర్చుకున్న ఎంఓయూ లో భాగంగా ప్రతి విద్యార్థికి శిక్షణ మరియు నియామక ప్రక్రియ ప్రతి సంవత్సరం కొనసాగుతుందని దీనికి అనుగుణంగా విద్యార్థినిలు తమ తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెన్ ప్యాక్ట్ సంస్థ ట్రైనర్లు సురేష్ మరియు సయ్యద్ , వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి సుహాసిని, భోధన మరియు బోధనేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# హనీషా, దివ్యదుర్గ ను సత్కరించిన బార్ అసోసియేషన్



మధిర ఏప్రిల్ 16 (వుదయం ప్రతినిధి)మధిర కోర్టు లో జూనియర్ అసిస్టెంట్స్ గా పనిచేసి కొత్తగా అసిస్టెంట్ ఇంజనీర్ గా నియమింపబడిన బి. హనీషా, అకౌంటెంట్ ఆఫీసర్ గా నియమించబడ్డ దివ్య దుర్గలను బార్ అసోసియేషన్ ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మధిర న్యాయమూర్తి రాళ్ళబండి శాంతి లత మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో తమ ప్రతిభను ప్రదర్శించి అందరి మన్ననలు పొందారని వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో న్యాయ వాదులతో పాటు,ఏపీపి జే భద్రయ్య, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో ప్రతిభ కనబరిచిన సెంట్ ఫ్రాన్సిస్ విద్యార్థి

మధిర ఏప్రిల్ 16 (వుదయం ప్రతినిధి) డిస్ట్రిక్ లెవెల్ పవర్ వెయిట్ లిఫ్టింగ్ కాంపిటీషన్ లో అండర్ 17 విభాగంలో డిస్ట్రిక్ట్ సెకండ్ ప్రైజ్ (సిల్వర్ మెడల్) సాధించిన సెయింట్ ఫ్రాన్సిస్ విద్యార్థి వడ్లమూడి వెంకటేశ్వర్లు స్టేట్ బోర్డ్ (నైన్త్ క్లాస్) కు పాఠశాల



హెచ్ఎం సిస్టర్ ఆన్ బేబీ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఈ విద్యార్థి రాష్ట్రస్థాయి పోటీలకు 19వ తారీకు నిర్వహించబోయే పోటీలకు ఖమ్మం జిల్లా నుంచి ఎంపికైనందుకు పాఠశాల యాజమాన్యం హర్ష వ్యక్తం చేశారు .